## 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు పొడిగింపు

జనగామ చౌరస్తా, జనవరి 7 : తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్/కాలేజీల జిల్లా సమన్వయ అధికారి, ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాస్‌రావు తెలిపారు. విద్యార్థుల దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ https/:tswreis.ac.in లేదా https/tgtgurukulam.telangana.igov.in ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష వచ్చే నెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారన్నారు.


దేవరుప్పుల కొత్తవాడలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంచుతున్న రామభక్తులు

## ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

బచ్చన్నపేట, జనవరి 7 : అయోధ్యలోని రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని కట్కూర్‌లో ఆదివారం హనుమాన్ భక్తులు ప్రజలకు పంపిణీ చేశారు. రామజన్మభూమి తీర్థ క్షేత్రట్రస్టు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ట్రస్టు జిల్లా సహ సంయోజక్ దొంతుల శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 22న ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. వివిధ పార్టీల నాయకులు బావండ్ల కృష్ణంరాజు, కామిడి రవీందర్‌రెడ్డి, ముశిని బాబుగౌడ్, రాంరెడ్డి, శ్రీనివాస్, రాంబ్రహ్మం, సుకేశ్, రామచంద్రారెడ్డి, వేణుగోపాల్, రాజు శివకుమార్, ముశిని రాజుగౌడ్ పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల : అయోధ్య రామాలయం నుంచి తెచ్చిన అక్షింతలను మండల కేంద్రంలో పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం దేవరుప్పుల శివారు కొత్తవాడలో పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, బెలిదె నర్సయ్య, తోటకూరి పాండుకృష్ణ ఆధ్వర్యంలో రామభక్తులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పిడి సోమిరెడ్డి, జక్కుల గంగరాజ్, వెంకన్న, ఆలకుంట్ల మహేశ్, తోటకూరి మహంకాళి, సోమయ్య పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**

స్టేషన్ ఘన్‌పూర్ : అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను జంట పట్టణాలైన స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లితోపాటు ఇప్పగూడెంలో రామభక్తులు ఆదివారం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ నెల 22న ఇంటింటా దీపారాధనతో శ్రీరాముడికి పూజలు నిర్వహించాలని రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతల నియోజకవర్గ ఇన్‌చార్జి అంబటి హేమంత్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక సర్పంచ్ బూర్ల విష్ణు, వీటీ శ్రీనివాస్, పార్శి రంగారావు, నాగబండి వెంకట్రాంనర్సయ్య, శరత్, బెలిదె సతీశ్, శ్రీరాములు, నర్సింగం, మామిడాల శ్రీనివాస్, నూక రమేశ్, జొన్నల మహేందర్ పాల్గొన్నారు.

## 9న సిద్ధేశ్వరస్వామి హుండీ లెక్కింపు

బచ్చన్నపేట, జనవరి 7 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ హుండీల లెక్కింపు ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హుండీల లెక్కింపు ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

## 'కరిగిపోయే కాలంలో జ్ఞాపకాలు పదిలం'

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 7 : కరిగిపోయే కాలంలో చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటే గుండెలో కలిగే ఆనందాన్ని వెలకట్టలేమని బాల్యమిత్రుల బృందం అధ్యక్షురాలు బండారి శ్రీలత అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాల్‌లో 1989-1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తమ చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు వారి కష్ట సుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రెండేళ్ల నుంచి అపూర్వ సమ్మేళనం నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొడ సతీశ్, కోశాధికారి గౌరిశెట్టి సంతోష్, సునిల్, పెసరు సారయ్య, శోభన్‌బాబు, ఏదునూరి సత్యం, నవీన్, చారి, సునీల, శ్రీదేవి, భవాని, అనురాధ, శోభ, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929. NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559 NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024. NT-319407

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# జోరుగా జలపుష్పాలు..

- జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లలో వదిలిన 2.67 కోట్ల చేప పిల్లలు
- మత్స్యకారులకు పెరిగిన ఉపాధి
- సబ్సిడీలను యథావిధిగా కొనసాగించాలి..
- రాష్ట్ర ప్రభుత్వానికి మత్స్యకారుల వినతి


శామీర్‌పేట చెరువులో వల వేసి చేపలు పడుతున్న మత్స్యకారులు



### జిల్లాలో చేప పిల్లల పంపిణీ పూర్తి..



మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రారంభించాం. జిల్లాకు 2.72 కోట్ల చేప పిల్లలను కేటాయించగా, ఇప్పటికే 2.67 కోట్ల చేప పిల్లలను చెరువులు, కుంటలు, రిజర్వాయర్లో వదిలాం. మత్స్యకారులకు ప్రభుత్వం కల్పించిన ఉచిత చేప పిల్లల మంపిణీ సద్వినియోగం చేసుసుకుంటున్నారు. మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షల బీమా వర్తిస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

*- బానోత్ నాగులు జిల్లా మత్స్యశాఖ అధికారి*

### ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగించాలి..



మత్సకారులకు ఉచితంగా చేప పిల్లలను అందించడం గతంలో ఎప్పుడూ చూడలె. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉచితంగా చేప పిల్లలను అందించారు. వీటిని చెరువుల్లో వదిలి బతుకుతున్నారు. ఇప్పటికే మా గ్రామంలోని చెరువులో చేప పిల్లలను వదిలాం. ఇవి పెరుగుతున్నాయి. మార్కెటింగ్‌తో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. ఉచిత చేప పిల్లల పంపిణీని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలి.

*- గుండ్లపల్లి రవి, మత్స్యకారుడు, పెద్దపహాడ్*

జనగామ రూరల్, జనవరి7 : మత్స్యసంపద వృద్ధి చెందుతుండడంతో చేపల వృత్తిదారులకు ఉపాధి లభిస్తున్నది. బీఆర్‌ఎస్ పాలనలోనే జిల్లాలోని జలాశయాల్లో 2.72 కోట్ల చేప పిల్లలు పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ఇప్పటికే 732 చెరువులు, దేవాదుల రిజర్వాయర్లలో రూ.2 కోట్ల వ్యయంతో 2.67 కోట్ల చేప పిల్లలను వదిలారు. ఇవి పెరుగుతుండడంతో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. ప్రస్తుతం జిల్లాలో 175 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 17,200 మంది సభ్యులున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే ఉచితంగా చేపపిల్లలను సర్కారు అందించింది. సబ్సిడీపై వాహనాలు ఇవ్వడంతో చేపల అమ్మకాలు పెరిగాయి. వృత్తిదారులను ఆదుకునేందుకు చేయూతనివ్వడంతో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా మేలు జరిగింది. జిల్లాలోని దేవాదుల రిజర్వాయర్లు, చెరువుల్లో బంగారు తీగ, రొయ్య, బొచ్చె, రవ్వలు, బొమ్మె వంటి రకాల చేప పిల్లలను వదలడంతో ఇవి వృద్ధి చెందుతున్నాయి. ఇక్కడ ఉత్పత్తవుతున్న చేపలు పొరుగు జిల్లాలతోపాటు రాష్ట్రాలకు సైతం ఎగుమతి అవుతున్నాయి. చేపల మార్కెట్‌కు డిమాండ్ ఉండడంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తున్నది.

### సబ్సిడీలతో మత్స్య సంపద వృద్ధి..



దశాబ్దం క్రితం ఎండిన చెరువులు, కుంటలతో ఇబ్బందులు పడిన మత్స్యకారుల కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయూతనందించింది. జలాశయాల్లో నీరుండడంతోపాటు వేసవిలోనూ గోదావరి జలాలను విడుదల చేసింది. దీంతోపాటు వాతావరణం సహకరించి వానలు కురువడంతో చెరువులు నీటితో కళకళలాడాయి. ఉచితంగా అందించిన చేప పిల్లలు వృద్ధి చెందుతున్నాయి. వీటిని స్థానికంగా విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.

*- చినబోయిన రేఖ, ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలు, పెంబర్తి*

**ఏడేళ్లలో రూ.7.71 కోట్లతో చేపపిల్లల పంపిణీ**

బీఆర్‌ఎస్ పాలనలో గత ఏడేళ్లలో జిల్లాలో రూ.7.71 కోట్లతో పెద్ద ఎత్తున చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 7.17 లక్షల చేప పిల్లలు, 2017-18లో 1.62 లక్షలు, 2018-19లో 1.52 లక్షలు, 2019-20లో 2.39 లక్షలు, 2020-2021లో 2.45 లక్షలు, 2021-2022లో 12.72 లక్షలు, 2022-2023లో 2 కోట్ల 65 లక్షలు, 2023-2024లో 2 కోట్ల 67 లక్షల చేప పిల్లలు చెరువుల్లో వదిలారు. ఫలితంగా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరిగాయి.

## సంపత్‌రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ


సంపత్‌రెడ్డి సతీమణిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చిల్పూరు, జనవరి 7 : దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండలో నివాసముంటున్న సంపత్‌రెడ్డి సతీమణి సుజాతరెడ్డితో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన నాయకుడు సంపత్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. సంపత్‌రెడ్డి మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో త్వరలో కలుస్తామన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, నారగోని రవిచంద్ర, రావణ్, సందీప్, మధు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 7 : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని విశ్వనాథపురానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గుర్రపు నర్సింహ మృతి చెందాడు. మృతుడి దశదిన కర్మ ఆదివారం నిర్వహించగా, కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయంతోపాటు 150 కి లోల బియ్యం అందించారు. నర్సింహ చిత్రపటం వద్ద నివాళులర్పించా రు. కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం లో జడ్పీటీసీ రవి, 'కుడా' మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్ అనుమాల మల్లేశం, ఉప సర్పం చ్ నర్సయ్య, నాయకులు లకావత్ చిరంజీవి, గుండె మల్లేశ్, గుర్రం శంకర్, చింత శ్రీనివాస్, చిట్టిబాబు, ఆకారపు అశోక్ పాల్గొన్నారు.

## యాదగిరి మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు : ఎర్రబెల్లి

పాలకుర్తి రూలర్, జనవరి 7: యాదగిరి మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని తొర్రూరు(జే) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు పులి ఏలేంద్ర భర్త పులి యాదగిరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీటీసీ మడిపెల్లి కౌసల్య సోమయ్య, లొంక మల్లేశ్, చిలువేరు పెంటయ్య, పసులాది శంకర్, ఉప సర్పంచ్ పసులాది సోమనర్సయ్య, చిదిరాల ధనుంజయ, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేటి 'ప్రజావాణి' రద్దు : కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 7 : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. 'ప్రజాపాలన' దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసే పనుల్లో జిల్లా యం త్రాంగం నిమగ్నమైనందున అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండరని, జిల్లా ప్రజలు అర్జీలతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## మూఢనమ్మకాలను వీడాలి : సీఐ

తరిగొప్పుల, జనవరి 7: మూఢ నమ్మకాలను వీడి శాస్త్రీయ ఆలోచనతో ప్రజలు ముందుకెళ్లాలని సీఐ సాయిరమణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్ నేతృత్వంలో పోలీస్ కళాబృందంతో అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ సాయిరమణ మాట్లాడుతూ చేతబడులను ప్రజలు నమ్మొద్దన్నారు. గ్రామానికి అపరిచితులొస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాసు, ఎంపీటీసీలు చెన్నూరి ప్రమీల,అర్జుల మధుసూదన్‌రెడ్డి, చిలువేరు లింగం, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, చెన్నూరి సంజీవ, చిలివేరు సంపత్, పాండ్యాల రాజు, ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం కార్యవర్గం ఎన్నిక

చిల్పూరు, జనవరి 7 : మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన కురుమ సంఘం ఎన్నికలు ఆదివారం కొన్నె వెంకటయ్య, బెల్లం మహేశ్ సమక్షంలో జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా గుంటి మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా దూడల కుమార్, కార్యదర్శిగా బుల్లె రాజయ్య, కోశాధికారిగా కొన్నె లింగయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దూడల చిన్న ఐలయ్య, కొన్నె బాలకొమురయ్య, మీసా కొమురయ్యను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారి జె శ్రావణ్‌కుమార్ నియామకపత్రాలు అందజేశారు.

## పెండింగ్ చలాన్ల రాయితీ పొందాలి : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 7 : పెండింగ్ చలాన్ల రాయితీని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ సట్ల రాజు కోరారు. ఆదివారం సాయంత్రం స్థానిక రైల్వే బ్రిడ్జి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను తనిఖీ చేసి పెండింగ్ చలాన్లను పరిశీలించారు. ఈ నెల 10వ తేదీ వరకు చలాన్ల చెల్లింపునకు రాయితీ ఉందని తెలిపారు. ఏఎస్సైలు రాజమౌళి, రవీందర్, కానిస్టేబుల్ నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాబా విగ్రహానికి రూ.1.20లక్షల విరాళం


ఆలయంలో ప్రతిష్ఠించనున్న బాబా విగ్రహం

లింగాలఘనపురం, జనవరి 7 : మండల కేంద్రంలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయంలో సాయిబాబ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఓ దాత ముందుకొచ్చారు. లింగాలఘనపురానికి చెందిన గూటం నాగరాజు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్నేహపురి కాలనీలోని 'మార్బుల్ క్రాఫ్ట్'లో బాబా పాలరాతి విగ్రహాన్ని రూ.1.20 లక్షలకు కొనుగోలు చేశారు. త్వరలోనే ఆలయంలో ప్రతిష్ఠించనున్నట్లు ఆయన తెలిపారు.


బచ్చన్నపేటలో ఆన్‌లైన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్

బచ్చన్నపేట, జనవరి 7 : ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతున్నది. మండలకేంద్రంలోని తహసీల్, ఐకేపీ కార్యాలయాల్లో 12కంప్యూటర్లలో డాటా ఎంట్రీ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ పర్యవేక్షణలో కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, వీవోఏలు ఐకేపీ సిబ్బంది దగ్గరుండి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయిస్తున్నారు. సంక్రాంతి పండుగలోపు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసేలా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఇస్మాయిల్, బాలకృష్ణ, సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్‌లో..**

జఫర్‌గఢ్ : మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీని తహసీల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో దరఖాస్తుల డాటా ఎంట్రీని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని దరఖాస్తుల ఎంట్రీని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌బాబు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సుహాసిని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో, వెలుగు కార్యాలయ భవనంలో జరుగుతున్న డాటా ఎంట్రీని ఆమె ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్లు లత, శంకర్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారామనాయుడు పాల్గొన్నారు.

## 11న సోమేశ్వరాలయంలో వేలం

పాలకుర్తి, జనవరి7: మండల కేంద్రంలోని సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వివిధ వస్తువుల సామగ్రి సరఫరా చేసేందుకు ఈనెల 11న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయంలో శ్రీస్వామివారి పేరుతో ఉన్న జ్యూట్ బ్యాగ్‌తో పూజా సామగ్రి సరఫరా చేసేందుకు లైసెన్స్ టెండర్ కోసం రూ.50 వేల డిపాజిట్ చెల్లించాలన్నారు. తడుకల పందిళ్లు, క్యూలైన్లు బారికేడ్లు లైసెన్స్ టెండర్ కోసం రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. మహాశివరాత్రితో పాటు ఇతర పర్వదినాల్లో పూల అలంకరణ కోసం లైసెన్స్ టెండర్‌కు రూ .5 వేలు చెల్లించాలని ఆమె సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొడకండ్ల, జనవరి 7 : మండలంలోని రామన్నగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుస్కూరి వెంగళరావు (50) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొండ్రాయిలో వెంగళరావు వారి బంధువుల ఇంట్లో సంవత్సరీకానికి వెళ్లి ఇంటికి తిరిగివస్తుండగా రామన్నగూడెం వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయాడు. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మరిణించారని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెట్టును బైక్ ఢీకొని మరొకరు..

చిల్పూరు, జనవరి 7 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నష్కల్‌లో జరిగింది. ఎస్సై వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నష్కల్‌కు చెందిన వడ్లకొండ లక్ష్మీనారాయణ (54) శనివారం లింగంపల్లిలోని ఫౌల్ట్రీఫామ్‌లో పనులు ముగించుకుని బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో పశువులు అడ్డు రావడంతో వాటిని తప్పించబోయి చెట్టును ఢీకొన్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణను చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్ల లు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత

కొడకండ్ల, జనవరి 7 : మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీకి చెందిన నునావత్ సక్రి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని శ్రీ సేవాలాల్ మహారాజ్ ధర్మ పరిరక్షణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బానోత్ మహేందర్‌నాయక్ ఆదివారం పరామర్శించారు. ట్రస్ట్ సభ్యులు గుగులోత్ వీరేశ్, భూక్యా శ్రీను, వెంకట్, రాహుల్, నాగరాజ్, వెంకట్ పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, నగదు అందజేశారు.


బాధిత కుటుంబానికి సాయం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జనవరి 7: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తలపెట్టిన క్రికెట్ పోటీలను కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు దోహద పడుతాయన్నారు. నియోజకవర్గంలో మినీ స్టేడియాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలోని మాణిక్యాలన్నారు. అనంతరం సేవాదల్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, డాక్టర్ హనుమండ్ల రాజేందర్‌రెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, బొబ్బల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, యూత్ అధ్యక్షుడు చెరిపెల్లి అశోక్, మంద సతీశ్, గుగ్గిళ్ల ఆదినారాయణ, మహేందర్ రెడ్డి, ఏ మహేందర్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కవులు కళాకారుల ఐక్య వేదిక ప్రతినిధులు

# కలి అన్నంలోనే పోషకాలు

జనగామ చౌరస్తా, జనవరి 7 : కలి అన్నంలోనే మానవుల ఆరోగ్యానికి పోషకాలుంటాయని నటుడు, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. జనగామకు చెందిన కల్చరల్ క్రియేటివ్ చానల్ (సీసీసీ) నేతృత్వంలో చిత్రీకరించిన 'కలి అన్నం-చేపల పులుసు' యూట్యూబ్ దృశ్య కావ్యం పోస్టర్‌ను ఆదివారం కవులు, కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక పూసల భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భిక్షపతి మాట్లాడుతూ పోషకాలున్న కలి అన్నం తినడం నేటి సమాజం మర్చిపోయిందని తెలిపారు. చాలా మంది వృద్ధులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రధాన కారణం కలి అన్నం తినడమేనని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు రఘునాథపల్లి మండలం మండెలగూడెం ముదిరాజ్ భవన్‌లో ఈ దృశ్య కావ్యాన్ని ప్రజలందరి సమక్షంలో విడుదల చేస్తామని చెప్పారు. దీనికి ముఖ్యఅతిథులుగా స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శాసన మండలి మాజీ డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాశ్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు రావెల రవి, కవులు కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్, జీవై గిరి ఫౌండేషన్ చైర్మన్ జీ కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్‌కుమార్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.